అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 18 మార్చి 2025 పేజీలు : 04

మోహన నారసింహుడు

- మోహిని రూపంలో దర్శనమిచ్చిన ఖాద్రీషుడు

మోహిని అవతారంలో దర్శనం ఇస్తున్న శ్రీవారు

కదిరి, మార్చి 17 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారు మోహిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మైమరపించే సోయగాలు చంనక అమృత బాండాగారం ధరించి మోహనరూపుడైన శ్రీవారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణంతోపాటు తిరువీధులు సందడిగా మారాయి. ఉదయం యాగశాలలో నిత్య పూజా హోమం, అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. సంధ్య సమయంలో స్వామివారికి మోహిని అలంకారం గావించారు. పాలకలడిని మదించిన అనంతరం ఉద్భవించిన అమృతాన్ని రాక్షసులకు దక్కకుండా చేయడానికి శ్రీ మహావిష్ణువు మోహిని అవతారం దాలుస్తారు. శ్రీ మహావిష్ణువు దశావతారాల్లో నరసింహావతారం కూడా ఒకటని భక్తులకు చాటడానికి నరసింహుడు మోహిని అలంకారంలో కనువిందు చేస్తారు. బ్రహ్మోత్సవాల్లో అన్ని రోజుల్లోనూ శ్రీవారు తిరువీధుల్లో మాత్రమే విహరిస్తారు. మోహిని ఉత్సవం రోజు కోరిన భక్తుడి ఇంటికెళ్లి దర్శనమిచ్చారు. సోమవారం రాత్రి ఆలయం నుంచి బయల్దేరిన శ్రీవారు తిరిగి ఆలయ ప్రవేశం గావించేది గురువారం మధ్యాహ్నానికి అని గుచ్చులు వాలు జడతో వయ్యారాలొలుకుతూ మల్లెల సొరాగాలు వెంట రాగ మిరమిట్లు గొలిపే విద్యుత్ దీప కాంతులు, అలంకరణలో శ్రీవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు.

నేడు ప్రజా గరుడ సేవ

బ్రహ్మోత్సవాలలో భాగంగా ఖాద్రి లక్ష్మీనరసింహుడు మంగళవారం ప్రజా గరుడ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం నిత్య పూజ హోమం అనంతరం గ్రామ సేవ నిర్వహిస్తారు. సంధ్య సమయంలో శ్రీవారు కురారుడై తిరువీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఈ ఉత్సవానికి ఓ ప్రత్యేకత ఉంది. బ్రహ్మ గరుడ సేవను అన్ని బ్రహ్మోత్సవాల్లో ఒక్క రోజు మాత్రమే నిర్వహిస్తారు. భక్తుల కోరిక మేరకు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు కనుక ప్రజా గరుడ సేవ అని పిలుస్తారు.

ఓపెన్‌స్కూల్ పదో తరగతి ప్రశ్నపత్రం రోడ్డు పాలు

- పోలీసు స్టేషన్ నుంచి సెంటర్‌కు తీసుకెళ్తుండగా ఘటన - విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్
- గోప్యంగా విచారణ చేసిన డీఈవో, డీవైఈవో, ఎంఈవో - చీఫ్ సూపరింటెండెంట్ ఈశ్వరయ్య నిర్లక్ష్యమే కారణం

అనంతపురం న్యూటౌన్, మార్చి 17 ప్రభాతవార్త

ఓపెన్‌స్కూల్ పదో తరగతి ప్రశ్నపత్రం రోడ్డుపాలు అయిన ఘటన అనంతపురం జిల్లా రాయదుర్గంలో చోటు చేసుకుంది. ప్రశ్నపత్రాలను పోలీసు స్టేషన్ నుంచి పరీక్ష కేంద్రానికి తీసుకెళ్తుండగా ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటన జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ దృష్టికి వెళ్లడంతో విచారణకు ఆదేశించారు.

ఈనెల 17వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి రెగ్యులర్, ఓపెన్‌స్కూల్ పదో తరగతి పరీక్షలు జరుగునున్నాయి.అందులో భాగంగా ఓపెన్‌స్కూల్ పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా ఐదు సెంటర్లను ఏర్పాటు చేశారు. ఉదయం 9ః30 గంటల నుండి 12ః45 గంటల వరకు పరీక్ష జరిగింది. ఏడు మంది విద్యార్థులకు గాను ఐదు మంది మాత్రమే హాజరై మిగిలిన ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఓపెన్‌స్కూల్ పరీక్షలకు సంబంధించి రాయదుర్గంలో నాలుగు సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆ రెండు సెంటర్లకు ఒకే చీఫ్ సూపరింటెండెంట్ ఈశ్వరప్ప (గుమ్మగట్ట మండలం నేత్రపల్లి హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్)ను నియమించారు. ఆయన ఉదయం దాదాపు 8ః30 గంటలకు స్థానిక పోలీసు స్టేషన్‌కు వెళ్లి హిందీ ప్రశ్నపత్రాలను ఒక కవర్‌లో తీసుకొని బైకు బ్యాగులో పెట్టుకొని సెంటర్‌కు బయలుదేరారు. సెంటర్‌కు చేరుకున్న తర్వాత బ్యాగులోని ప్రశ్నపత్రాలు లేకపోవడంతో అక్కడే బందోబస్తులో ఉన్న పోలీసులకు చెప్పడం జరిగింది. అప్పుడు సీఎస్‌తో పాటు పోలీసులు చుట్టు ప్రక్కల వెతికారు. అయితే అప్పుడు పరీక్ష సమయం ప్రారంభం కావడంతో విషయాన్ని విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లితే పక్కన సెంటర్ల నుంచి ఒక ప్రశ్నపత్రం తెచ్చుకొని హాజరైన ఒక విద్యార్థికి పరీక్ష పెట్టినారు. పరీక్ష ముగిసిన తర్వాత పడిపోయిన ప్రశ్నపత్రాన్ని వెతుకుంటూ ఎటు నుంచి వచ్చారో అటుగానే వెళ్తుండగా...మధ్యాహ్నం 3 గంటలకు పోలీసు స్టేషన్‌కు కొంత దూరంలోనే రోడ్డు పక్కన ప్రశ్నపత్రాల కవర్ దొరికింది. అయితే జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ దృష్టికి వెళ్లడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ డీఈవోను విచారణకు ఆదేశించారు. అప్పుడు డీఈవో, డీవైఈవో, స్థానిక ఎంఈవో కలిసి మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు విచారణ చేశారు. విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నారు. అయితే ఈ ఘటనలో పూర్తిగా సీఎస్‌దే నిర్లక్ష్యం అని అధికారులు నిర్ధారణకు వచ్చారు. అయితే ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, విద్యాశాఖ కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

అవినీతిపై విచారణ చేయిస్తా..

ప్రజా సొమ్ము తిన్న వారి నుంచి కక్కిస్తా

ఎమ్మెల్యే దగ్గుపాటి

- మీ కూటమి ప్రభుత్వ హయాంలోనే కమిషనర్ మేఘస్వరూప్ బిల్లు చేశాడు : మేయర్ వసీం
- ఆపరేషన్ కుక్కలపై కౌన్సిల్లో తీవ్ర వాదోపవాదాలు
- 2025-26కు సంబంధించి వార్షిక బడ్జెట్కు కౌన్సిల్ ఆమోదం

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ వసీం

అనంతపురం, మార్చి 17 ప్రభాతవార్త

అవినీతిపై విచారణ చేయించి కాజేసిన ప్రజాసొమ్మును కక్కిస్తా అంటూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యలు చేయగా, మీ కూటమి ప్రభుత్వ హయాంలోనే కమిషనర్ మేఘస్వరూప్ బిల్లు చేశారంటూ మేయర్ మహమ్మద్ వసీం కౌంటర్ ఇచ్చాడు. సోమవారం స్థానిక నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో నగర మేయర్ మహమ్మద్ వసీం అధ్యక్షతన 2025-26కు సంబంధించిన బడ్జెట్, సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ప్రారంభంలో వార్షిక బడ్జెట్లో నగరాభివృద్ధికి సంబంధించి అంచనాలను వినిపిస్తుండగా మధ్యలో పలువురు కౌన్సిల్ సభ్యులు వారివారికి వచ్చిన అనుమానాలను, సమస్యలను లేవనెత్తారు. ఈ తరుణంలోనే డంపింగ్ యార్డు, కుక్కల ఆపరేషన్ల అవినీతిపై వాడివేడిగా చర్చ కొనసాగింది. ఈ సందర్భంగా కుక్కల ఆపరేషనుకు సంబంధించి రూ.44 లక్షలు బిల్లులు పెట్టారని, ఇందులో రూ.14లక్షలు బిల్లులు కూడా చేసుకుని స్వాహా చేశారంటూ ధ్వజమెత్తారు. ఇందుకు సంబంధించి ఎలాంటి అంచనాలు తయారు చేయకుండా కౌన్సిల్ దృష్టికి తీసుకురాకుండా మీ ఎలా బిల్లులు చేసుకుంటారని డిప్యూటి మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి నిలదీశారు. ఈ తరుణంలో వాడివేడిగా సాగిన చర్చలో కొద్దిసేపు ఎమ్మెల్యే, మేయర్ మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఈ

హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అక్టోబరు 2వ తేదీకి దంపింగ్ యార్డులో ఒక టన్ను కూడా చెత్త వుండదని, త్వరలో అండర్గ్రౌండ్ డ్రైనేజీ మంజూరౌతుందని, రూ.80 కోట్లతో మరువవంక, నడిమివంకలకు ప్రొటెక్షన్‌వాల్ పనులు ప్రారంభిస్తామని, రూ.40కోట్ల రోడ్లు, డ్రైనేజీ పనులు వచ్చే నెల మొదటి వారంలో చేపడుతున్నామని వెల్లడించారు. అలాగే కౌన్సిల్ సభ్యులు లేవనెత్తిన సమస్యలన్నింటినీ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలోనే సెంట్రల్ పార్కు, దంపింగ్‌యార్డు, వీధికుక్కల సమస్య తదితర అంశాలను పలువురు సభ్యులు లేవనెత్తగా వాటి పరిష్కారానికి నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతామని నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి సభ్యులకు హామీ ఇచ్చాడు. ఈ సమావేశంలో డిప్యూటి మేయర్లతో పాటు డిప్యూటి కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆయాశాఖల 50 అధికారులు, కార్పొరేటర్లు. కోఅప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

- మొదటి రోజు 638 మంది విద్యార్థులు గైర్హాజరు - ఉదయం 8 గంటలకే సెంటర్లకు చేరుకున్న విద్యార్థులు

ఆర్ఎంఎస్‌హెచ్ఎస్‌లో హాల్‌టికెట్లను చూసుకుంటున్న విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 17 ప్రభాతవార్త

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. ఈనెల 17వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరుగునున్నాయి. మొదటి రోజు జిల్లా వ్యాప్తంగా 135 పరీక్షల కేంద్రాల్లో ఉదయం 9ః30 గంటల నుండి 12ః45 గంటల వరకు జరిగిన పరీక్షకు 30,969 మంది విద్యార్థులు హాజరుకావాల్సివుంటే అందులో 30,331 మంది హాజరు కావడంతో మిగిలిన 638 మంది గైర్హాజరయ్యారని డీఈవో ఎం.ప్రసాదు బాబు, ఏసి గోవిందునాయక్ తెలిపారు.

ఓపెన్‌స్కూల్ పదో తరగతి పరీక్షలకు ఇద్దరు గైర్హాజరు

ఈ ఎడాది పదో తరగతి రెగ్యులర్ పరీక్షలతో పాటు ఓపెన్‌స్కూల్ పదో తరగతి పరీక్షలు కూడా ఒకే సారి నిర్వహించారు. ఓపెన్‌స్కూల్ పదో తరగతి పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 11 సెంటర్లను ఏర్పాటు చేశారు. మొత్తం 1111 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అందులో భాగంగా సోమవారం జరిగిన మొదటి రోజు పరీక్షకు ఐదు సెంటర్లను ఏర్పాటు చేశారు. ఉదయం 9ః30 గంటల నుండి 12ః45 గంటల వరకు జరిగిన పరీక్షకు 7 మంది విద్యార్థులకు గాను 5 మంది మాత్రమే హాజరయ్యారు. ఈ పరీక్షలకు మూడు ఫ్లయింగ్, ఐదు సిట్టింగ్ స్క్వాడ్స్ బృందాలను ఏర్పాటు చేశారు.

విద్యార్థులకు వసతులు ఏర్పాటు

పదో తరగతి పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులకు విద్యాశాఖ అధికారులు బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు, త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతులు కల్పించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమయ్యే మందులతో మెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.

గట్టి పోలీసు బందోబస్తు

పదో తరగతి పరీక్షలు జరుగుతున్న సెంటర్లతో పాటు చుట్టు ప్రక్కల పోలీసు ఉన్నతాధికారులు 144 సెక్షన్‌ను అమలు చేసి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయించారు. సెంటర్ల చుట్టు ప్రక్కల జిరాక్సు సెంటర్లను కూడా బంద్ చేయించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

విద్యార్థులను తనిఖీ చేసి లోపలికి పంపుతున్న సిబ్బంది

ఉదయం 8 గంటలకే విద్యార్థులతో కిటకిటలాడిన సెంటర్లు

పదో తరగతి పరీక్షలు ఉదయం 9ః30 గంటలు ప్రారంభం అవుతాయి. అయితే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉదయం 8 గంటలకే సెంటర్లకు చేరుకోవడంతో విద్యార్థులతో సెంటర్లు కిటకిటలాడాయి. నోటీసు బోర్డులో హాల్ టికెట్ నెంబర్లను చూసుకున్నారు. ఆ తర్వాత ఉదయం 9గంటలకు పోలీసులు, విద్యాశాఖ సిబ్బంది విద్యార్థులను తనిఖీ చేసి సెంటర్ల లోపలికి పంపించారు. మొదటి రోజు కావడంతో పది నిముషాలు ఆల్యంగా వచ్చినా కూడా విద్యార్థులను లోపలికి అనుమతించారు.

మొత్తం 41 సెంటర్లు తనిఖీ

పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఎలాంటి మాస్ కాఫీయింగ్ జరగకుండా ఉండేందుకు విద్యాశాఖ అధికారులు గట్టి చర్యలు తీసుకున్నారు. జిల్లా అబ్జర్వర్ సుబ్బరావు మూడు సెంటర్లు, డీఈవో ఎం.ప్రసాద్ బాబు ఒక సెంటర్, 30 సిట్టింగ్ స్క్వాడ్స్ బృందాలు, ఏడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సెంటర్లను తనిఖీ చేయడం జరిగింది. ఎలాంటి ఘటనలకు చోటు లేకుండా మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగింది.

పరీక్షలు లేని రోజు ఇన్విజిలేటర్లు పాఠశాలకు వెళ్లాలి : డీఈవో

పదో తరగతి రెగ్యులర్, ఓపెన్‌స్కూల్ పరీక్షలను ప్రభుత్వం రోజు మారిచి రోజు నిర్వహించాలని షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఆ షెడ్యూల్ ప్రకారంగా మొదటి రోజు పరీక్ష సోమవారం జరిగింది. మంగళవారం పరీక్ష లేదు. తిరిగి బుధవారం పరీక్ష ఉంటుంది. అలా రోజు మారిచి రోజు పరీక్ష ఉంటుంది. అందువలన పరీక్ష లేని రోజు ఇన్విజిలేటర్లుగా నియామకం పొందిన టీచర్లు వారి వారి పాఠశాలలకు వెళ్లాలని డీఈవో ఎం.ప్రసాద్ బాబు ఆదేశించారు.

ప్రజా సమస్యల అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

- వేసవిలో తాగునీటికి ప్రజలకు, పశువులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 17 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తోపాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్‌లు తిప్పే నాయక్, ఆనంద్, రామ్మోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రజల నుంచి 380 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వేసవికాలంలో ఎక్కడ తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎక్కడైనా తాగునీటి పైపులైన్లు పగిలితే వెంటనే అవసరమైన చోట మరమ్మతులు చేసే విధంగా చూడాలన్నారు. ఎక్కడ తాగునీటి కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట్ల నీటి పరీక్షలు నిర్వహించాలని, పంచాయతీ, మున్సిపాలిటీ, ఆర్‌డబ్ల్యుఎస్, అగ్నిమాపక, తదితర శాఖల అధికారులు వైద్యాధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలన్నారు వైద్య ఆరోగ్యశాఖ వారు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల వద్ద ఒఆర్ఎస్ పాకెట్లు, అత్యవసర మందులు తగినన్ని వుండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బస్టాండ్లు, ఆసుపత్రులు, రైతుబజార్, దేవాలయాలు, మీసేవ, ముఖ్యమైన కూడళ్లలో తాగునీటి సౌకర్యం కల్పించే విధంగా చూడాలని పంచాయతీ, మున్సిపల్ అధికారులకు సూచించారు. పశువులకు నీటి సౌకర్యాలను కల్పించేందుకు గ్రామపంచాయతీ లేదా మండల, ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి చేసే అవకాశం వుందా లేక నిధుల కొరత ఉంటే వెంటనే అధికారులు తన దృష్టికి తీసుకురావాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా నిధులు మంజూరుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జల్ జీవన్‌మిషన్ కింద ప్రతి ఇంటికి కొళాయిలు, సోలార్ ప్యానల్స్‌ని రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలన్నారు. గిరిజనులకు ప్రతి ఇంటికి గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ రామచంద్రారెడ్డి, సిపిఒ అశోక్‌కుమార్, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి నాగమణి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎల్‌డి ఎం నర్సింగరావు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణచౌదరి, డిపిఒ నాగ రాజు నాయుడు, డిటిడబ్ల్యుఒ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారి తిమ్మప్ప, డ్వామా పిడి సలీమ్‌బాష, పిఆర్ ఎస్ఈ జహీర్‌అస్లాం, జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఆర్టీసి ఆర్ఎం సుమంత్, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్‌సి శేషాద్రిశేఖర్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర రావు, సర్వే ఏడి రూప్లనాయక్, డిఈఒ ప్రసాద్ బాబు, పశుసంవర్ధకశాఖ జెడి వెంకటస్వామి, డిసిఒ అరుణకుమారి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఫిషరీస్ డిడి శ్రీనివాస్‌నాయక్, కలెక్టరేట్ ఏఓ అలిగ్జాండర్, పిజిఆర్ఎస్ తహశీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించండి: కలెక్టర్ టీఎస్ చేతన్

శ్రీ సత్యసాయి జిల్లా, మార్చి 17, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శ్రీ సత్య సాయి జిల్లా లోని కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 234 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, అభిషేక్ కుమార్, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, సిపిఒ విజయ్ కుమార్, డి ఆర్ డి పి డి నరసయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖిప్రజా సమస్యల పరి ష్కార వేదికఖిలో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రగతి స్వర్ణాంధ్ర 2047 దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలో ఉన్న20 శాతం అత్యంత నిరుపేదల అభ్యున్నతికి పి 4 మోడల్ ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం ద్వారా టాప్ 10 తెలుగు ప్రవాసుల మరియు అధిక సంపన్న వ్యక్తుల (హెచ్ ఎన్ ఐ) సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించడానికి శ్రీకారం కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యం సంప్రదింపుల మార్చి 9 నుండి మార్చి 25 వరకు మీ విలువైన అభిప్రాయాన్ని తెలియజేయడానికి పోస్టర్లోని క్యూఆర్ కోడ్ ద్వారా తెలియజేయవచ్చునని తెలిపారు.అగ్రి స్టాక్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు తనకల్లు, ధర్మవరం మండలాల్లో రైతు నమోదులో ఎక్కువ పెండింగ్ ఉంది. మీ లాగిన్‌లలోని అన్ని పెండెన్సీలను క్లియర్ చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. త్వరలో విజయవాడలో నిర్వహించే కలెక్టర్ల సమావేశం నోట్స్ జిల్లా లోనఅన్ని శాఖలు హెచ్వోడిఎస్ సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారునియోజకవర్గ దృక్పథ ప్రణాళిక జి ఐ జి డి పి రాష్ట్ర గమనికల వివరాలను జిల్లా సమూహంలో ఇప్పటికే పంచుకున్నారు మరియు మండల వారీగా డేటాను కూడా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మావతి, ఏపీఎంఐపి పిడి సుదర్శన్, ల్యాండ్ సర్వే ఏడి విజయశాంతి భాయ్ , ఎల్ డి ఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి,

అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

డి సి హెచ్ ఓ తిపేంద్ర నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివరంగ ప్రసాద్, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, జిల్లా క్రీడల శాఖ అధికారి ఉదయ్ కుమార్, జెడ్ ఎమ్ సహాని సోని, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం , ఐసిడిఎస్ పిడి వరలక్ష్మి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్,పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద ఎస్ సి పి ఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించండి పకడ్బంధీగ పదోతరగతి పరీక్షలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశిం చారు. సోమవారం నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో, పలు పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. పుట్టపర్తి లోని ఎనుములపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈరోజు పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన త్రాగునీరు, ఇతర వసతులను పరిశీలించారు. వైద్యశిబిరాన్ని సందర్శించారు. అనారోగ్యంతో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన మందులను అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పరీక్ష కేంద్రం నందు 78 మంది విద్యార్థులు పరీక్షలు రాయుచున్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంటులో ఆఫీసర్ జయ సింహా రావు, చీఫ్ ఎగ్జామ్స్ సూపర్డెంట్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంపై రంగంలోకి ఆర్ఎఫ్ఎస్ఎల్, క్లూస్ టీం నిపుణులు

టీచర్ నాగేంద్రపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

డంపింగ్ యార్డ్ ను తొలగించండి !

అనంతలో ఈనెల 22 నుంచి 24 వరకు మిల్లెట్ మేళా

భూ పుత్రుల ప్రగతి సోపానాలు.... రైతు రథాలు.

పిజిఆర్ఎస్‌కు వచ్చిన పిటీషన్లకు చట్టపరిధిలో న్యాయం చేయండి

ఎన్ఫోర్స్మెంట్ వర్క్‌లో పోలీసుల డ్రోన్ల వినియోగం

4 >>

విచారణ చేపట్టి నివేదికను అందజేస్తామన్న కమిషనర్ బాలస్వామి

'వెంకటేశా..విష్ణు' మాయలు-'లింగేశ్వర్ వరం'

- 10ఏళ్లు ఉద్యోగానికి దుమ్మా -రూ.లక్షల్లో దండుకుని ..నిబంధనలకు పాతరేసి...
- రాత్రికి రాత్రే ..ఒక్క నిమిషంలోనే ఉద్యోగ నియామక ఉత్తర్వులు..! - నగరపాలక సంస్థలో తారాస్థాయి చేరిన అవినీతి..?

వార్త ప్రభావం

వార్త దినపత్రికలో ప్రచురితమైన వార్త

అనంతపురం, మార్చి 17, ప్రభాతవార్త

నగర పాలక సంస్థలోని ఆరోగ్య విభాగంలో బి. నాగలక్ష్మి నియామక ఉత్తర్యులపె ్రవిచారణ చేపట్టి నివేదికను మున్సిపల్ అడ్మినిస్ట్రేషనుకు అందజేస్తానని నగర కమిషనర్ బాలస్వామి పేర్కొన్నారు. వెంకటేశా.. విష్ణు మాయలు..లింగేశ్వర్ వరం. 10 ఏళ్లు ఉద్యోగానికి దుమ్మా రూ. లక్షల్లో దండుకోని నిబంధనలకు పాతరేసి.. రాత్రికి రా త్రే ఒక్క నిమిషంలోనే ఉద్యోగ నియామక ఉత్తర్వులు. నగరపాలక సంస్థలు తారాస్థాయికి చేరిన అవినీతి అన్న శీర్షికన నెల 17న పతాక స్థాయిలో ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే ఈ శీర్షికపై సోమవారం కౌన్సిల్ హాల్లో జరిగిన సమావేశంలో కార్పొర

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సమ్మె బాట పట్టేందుకు సంసిద్ధం... సిఐటియు

ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు మరియు మున్సిపల్ కార్మికులు...

రాయదుర్గం, మార్చి 17 ప్రభాతవార్త:

పట్టణంలోని పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులు సంవత్సరాల తరబడి ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ, లేని పక్షంలో కార్మికులందరూ విధులను బహిష్కరించి సమ్మెబాట పట్టడం ఖాయమని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున హెచ్చరించారు. సోమవారం తెల్లవారుజామున కార్మికులతో కలిసి స్థానిక సమస్యలను పరిష్కరించే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అరగంట పాటు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల యొక్క స్థానిక సమస్యలపై అనేకసార్లు వినతిపత్రాలు అందజేసిన ఒక సమస్యను కూడా పరిష్కరించిన దాఖాలాలు లేవని తెలిపారు. కమిషనరున మూరుతున్నారే తప్ప మున్సిపల్ కార్మికుల యొక్క స్థానిక సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని మండిపడ్డారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి మరణించిన కార్మకుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించడంలో ఆర్డీ ఒక మాట, ఇక్కడి మున్సిపల్ కమిషనర్ ఒక మాట చెబుతూ కాలయాపన చేస్తున్నరే తప్ప మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు రెండు సంవత్సరాలు గడుస్తున్న వారికి ఉద్యోగం కల్పించడంలో ఆలసత్వం వహించడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అదేవిధంగా రోజురోజుకు పెరుగుతున్న పట్టణ విస్తరణ మరియు జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచమని సంవత్సరాలు తరబడి అడుగుతున్నప్పటికి అధికారులు మాత్రం పట్టిపట్టనట్లుగా ఉన్న కార్మికులతోటే వెట్టి చాకిరి చేయిస్తున్నారని, ఇది చాలా దుర్మార్గమని మండిపడ్డారు. ఇంజనీరింగ్ కార్మికులకు, పరిశుద్ధ్య కార్మికులతో సమానంగా వేతనం చెల్లించాలని, వీరికి టిఎడిఏలను ఇవ్వాలని, క్యాజువల్ సెలవులు ఇంజనీరింగ్ కార్మికులకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కావున ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి స్థానికంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో కార్మికుల సంక్షేమం కొరకు సమ్మెబాట పట్టాల్సి వస్తుందని, తద్వారా ప్రజలు ఎదుర్కొనే పారిశుద్ధ్య సమస్యలకు మున్సిపల్ అధికార యంత్రంగామే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు తిప్పేస్వామి, కార్యదర్శి మల్లేష్, కోశాధికారి రాము మరియు కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ పునిత్ రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలు.

రాయదుర్గం రూరల్, మార్చి 17 ప్రభాతవార్త:

పునీత్‌రాజ్‌కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఈడిగ సంఘం నాయకులు.

ప్రముఖ సినీ నటుడు, సేవా గుణం కలిగిన మహానుబావుడు పునీత్ రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం ఈడిగ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు మరియు పండ్లు పంపిణీ చేసి అన్న క్యాంటాన్‌లో 300 మందికి ఉచిత అన్నదానం నిర్వహించారు. అనంతరం ఈడిగ సంఘం నాయకులు మాట్లాడుతూ పునీత్‌రాజ్‌కుమార్ లాంటి గొప్ప వ్యక్తి ఈ లోకంలో లేకపోవడం చాలా భాదాకరమని, ఆయన జీవితకాలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని, నిర్ణయించుకున్నామని, అందుకే రాయదుర్గం పట్టణంలో ఈ సేవా కార్యక్రమాలను ప్రారంభించామన్నారు. భవిష్యత్తులో పునీత్‌రాజ్‌కుమార్ పేరిట ఓ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఈడిగ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడిగ సంఘం అధ్యక్షుడు కేబీ. అశోక్, మర్రిస్వామి, గంగాధర, ఈడిగ మారుతి, అంజి, సిద్దప్ప, నీలకంఠ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

బ్రహ్మసముద్రం మార్చి 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి 377 మంది విద్యార్థులకు గాను 334 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ ఓబుళపతి తెలిపారు పదవ తరగతి పరీక్షలకు ముగ్గురు విద్యార్థులు గైహాజర్ అయినట్లు తెలిపారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బ్రహ్మ సముద్రము యస్ ఐ నాగేంద్ర కుమార్ గట్టి బందో బస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ విధించడం జరిగింది.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం

కంబదూరు, మార్చి 17, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు మండల విద్యాశాఖ అధికారి మదన్ మోహన్ మీడియాకు తెలిపారు. మొత్తం 403 మందికి గాను మొదటిరోజు ప్రథమ భాష తెలుగు పేపర్ కు 398 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు ఆయన వెల్లడించారు. మిగిలిన 5 మంది గైర్హాజరయ్యారని తెలియజేశారు. ఎలాంటి అవాంఛనీల సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

విలేఖరిపై ధాడి చేయడం దుర్మార్గమైన చర్య

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 17 ప్రభాతవార్త:

బాధిత విలేఖరిని పరామర్శిస్తున్న ప్రజా సఘాల నాయకులు

పట్టణంలో ఆదివారం ప్రజాశక్తి విలేఖరి రాఘవేంద్రపై పట్టణానికి చెందిన సాబ్జాన్ అనే ఓ కరెంటు కాంట్రాక్టర్ దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యులు అచ్యుత్‌ప్రసాద్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతు తదితరులు సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విలేఖరిని పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో మున్సిపాలిటి పరిధిలోని దొడగట్టలో ఓ వ్యవసాయ పొలంలో కరెంటు ట్రాన్స్‌ఫార్మర్ తీసుకెళ్లడానికి వెళ్లి కాంట్రాక్టర్ సాబ్జాన్ పై అప్పటి రైతు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయాన్ని రాఘవేంద్ర తోటి మీడియా మిత్రులకు పోటోస్, విడియోలు పంపించాడనే ఉద్దేశంతో విలేఖరిపై ఆదివారం బళ్ళారి మిట్టపై దాడి చేశారన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రజాస్వామ్య బద్దంగా ఓ రైతు ఆవేదనను న్యూస్ కవరేజ్ చేసినందుకు నాపై దాడి చేశాడని రాఘవేంద్ర పట్టణ సీఐ యువరాజ్‌కి ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదుచేసి బాధిత విలేఖరి రాఘవేంద్రకు న్యాయం చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు తిప్పానాయక్, టిడిపి నాయకుల శ్రీరాములు, అనంత వాయిస్ ఎడిటర్ టిపి.కిరణ్, టిపి. సురేష్, బేరేల రాజు, నూర్ మహ్మద్, ఎస్ఎఫ్ఐ నాయకులు భవితత్, శోము, చైతన్య, వినోద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్ష ప్రశాంతం...

డి.హీరేహాళ్, మార్చి 17 ప్రభాతవార్త:

పతి పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తు తనిఖీ చేస్తున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి.

పదవ తరగతి తెలుగు మధ్యం ప్రథమ పరీక్ష తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షా కేంద్రాల వద్ద ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటుచేసి తనిఖీ చేశారు. షెడ్యూల్ ప్రకారం సోమవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో విద్యాశాఖ ఏర్పాటుచేసిన మూడు పరీక్షా కేంద్రాల్లో 531మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయాల్సి ఉండగా 516మంది విద్యార్థులు మొదటిరోజు పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓలక్ష్మన్న తెలిపారు. మండలకేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పరీక్షకేంద్రాలు, కేజీబీవిపాఠశాలలో ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి 2 సనోవర్ బాష చెప్పరు. మండల పరిధిలోని బాల మేధావి ఇంగ్లీష్ మీడియం పాఠశాలతో పాటు 12 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తెలుగు, కన్నడ మాద్యం పరీక్షలు రాసినట్లు ఎంఈఓ చెప్పారు. కేజీబీవి పరీక్షా కేంద్రంలో పరీక్షలకు హాజరైన పదవతరగతి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలకు గురికాకుండా ఆ పాఠశాల ఎస్ఓ శిల్ప జాగ్రత్తలు తీసుకుంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించారు. మూడు పరీక్షా కేంద్రాల్లోనూ మొదటిరోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని విద్యార్థుల తల్లిదండ్రులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

పోటా పోటీగా జరిగిన లేపాక్షి బస్టాండ్, వారపుసంత వేలంపాట

లేపాక్షి, మార్చి 17 ప్రభాతవార్త

వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలోని పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఇఒఆర్‌డి ఆనంద్‌కుమార్, సర్పంచ్ ఆదినారాయణ ఆధ్వర్యంలో లేపాక్షి బస్టాండ్, వారపుసంత వేలంపాట పోటా పోటీగా జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా బస్టాండ్ వేలంపాటలో లేపాక్షికి చెందిన శంకర్‌రెడ్డి అనే వ్యక్తి 72.10 లక్షల రూపాయలకు చేజిక్కించుకున్నారు. వేలంపాట ముగిసేంత వరకు పాటదారుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అదేవిధంగా వారపుసంతను 3.25 లక్షలకు సురేష్ అనే వ్యక్తి దక్కించుకున్నాడు.

కౌలు రైతులకు న్యాయం చేయండి

పుట్టపర్తి (కల్చరల్) , మార్చి 17, ప్రభాతవార్త

జిల్లా సంయుక్త కలెక్టర్ అందిస్తున్న రైతు సంఘం నాయకులు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా రైతాంగాన్ని ఆదుకొని సంక్షేమ పథకాల అమలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అడపాల వేమనారాయణ, చౌడప్ప యాదవులు జిల్లా జాయింట్ కలెక్టర్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అడపాల వేమనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టం 2019 ప్రకారం ప్రతి కౌలు రైతుకి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆ కార్డులో భూ యజమానులు సంతకం చేయాలని నిబంధనలు ఉండడంతో యజమానులు కౌలు రైతులకు సహకరించడం లేదని కేవలం బినామీల ద్వారానే ప్రభుత్వ పథకాల లబ్ధి పొందుతున్నారని గతంలో ప్రభుత్వాలు నియమించిన ప్రొఫెసర్ రాధాకృష్ణ కమిటీ కౌలు రైతులు మీద అధ్యయనం చేసి రాష్ట్రంలో దాదాపు 32 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని అందులో ఎటువంటి భూములేని కౌలు రైతులు 8 లక్షల మంది దాకా ఉంటారని కోస్తాప్రాంతంలో 80నుండి 90శాతం రాయలసీమలో 60శాతం ఉత్తరాంధ్రలో 70శాతంమంది ఉంటారని అధ్యయనములో నివేదిక సమర్పించడం జరిగిందన్నారు. వీరందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాల్సి ఉందని, గుర్తింపు కార్డులు పొందిన వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం సాగు చేస్తున్న భూమి యొక్క దామాషాను బట్టి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రెండు లక్షల వరకు హామీలేని పంట రుణాలు ఇవ్వాలన్నారు. గుర్తింపు కార్డులు లేని రైతులకు కౌలు మిత్ర గ్రూపులు ఏర్పాటు చేసి వడ్డీ రాయితీ పంట రుణాలు అందించాలని, ధర్మాదాయ దేవాదాయ భూములను సాగు చేసే కౌలు రైతులకు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ సమానంగా వర్తింప చేయాలన్నారు. గ్రామసభల ద్వారా భూ యజమానులతో సంబంధం లేకుండా కౌలు రైతులను గుర్తించి కౌలు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, వీటన్నింటి సాధన కోసం భవిష్యత్తులో రైతు సంఘం కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కాశీ విశ్వేశ్వరయ్య కౌలు రైతులు రామయ్య, మల్లప్ప, వెంకటప్ప, చంద్ర , గంగాధర తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ పన్ను బకాయిలు చెల్లించి గ్రంథాలయాల అభివృద్ధికి తోడ్పడండి.

కనగానపల్లి మార్చి 17 ప్రభాతవార్త

ఎంపీడీఓ అనిల్ కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న లైబ్రరీయన్ గోవిందు

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంనందు సోమవారం గ్రంథాలయధికారి డి. గోవిందు ఎంపీడీవో అనిల్ కుమార్ కు వినతి పత్రం అందించారు. మండల కేంద్ర పంచాయతీ కార్యదర్శి జయచంద్ర ను కలిసి గ్రంథాలయ సెస్ బకాయిలు వెంటనే చెల్లించాలని, గ్రంథాలయ అభివృద్ధికి, పుస్తకాల కొనుగోలుకు ఉద్యోగుల జీతం భత్యాలు, కంటిన్జెంట్ బిల్లులు మొదలైన వాటికి గ్రంథాలయ సెస్సు ఒకటే మార్గమని సాధ్యమైనంత త్వరలో సెస్ బకాయిలు గ్రంథాలయ సంస్థకు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది. ఎంపీడీవో సానుకూలంగా స్పందిస్తూ హౌస్ టాక్స్ వసూలు చేస్తున్నాం అని, ఈ నెల పూర్తి అయినా వెంటనే ఏప్రిల్ మొదటి వారంలో గ్రంథాలయ సెస్ బకాయలు కూడా చెల్లిస్తామని తెలియజేసారు.

సజావుగా 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

గుత్తి, మార్చి 17 ప్రభాతవార్త

పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల సందడి

గుత్తి పట్టణం, మండలంలో సోమవారం 10వ తరగతి పరీక్షలు సజావుగా ప్రారంభమయ్యాయి. 6 పరీక్ష కేంద్రాల్లో 1566 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి వుండగా, 1535 మంది విద్యార్థులు హాజరయ్యారు. 31 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి రవినాయక్ తెలిపారు.

వైసిపి నేత వేణురెడ్డి పై టిడిపి ఫిర్యాదు

హిందూపురం మార్చి 17 ప్రభాతవార్త

ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక భర్త, ఆ పార్టీ ముఖ్య నేత గుడ్డంపల్లి వేణురెడ్డిపై తెలుగుదేశంపార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు డిఎస్పి కెవి మహేష్‌కు మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆపార్టీ బృందం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. హిందూపురం మండలంలోని జంగాలపల్లి లో ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలపై టిడిపి వర్గీయులు పాతకక్షల నేపథ్యంలో దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో రెండు పార్టీలకు చెందిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే వైసీపీకి చెందిన గాయపడిన వారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతుండగా ఈనెల 14న వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి, ఆ పార్టీ ఇతర నాయకులు పరామర్శించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంలో వేణురెడ్డి మీడియాతో మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులపై టిడిపినాయకుల దాడులు ఎక్కువయ్యాయని, వీటిని ఎమ్మెల్యే బాలకృష్ణ అరికట్టాలని కోరారు. లేనిచో దాడులను చూస్తూ ఊరుకోబోమని ప్రతీకారంగా చెయ్యికి చెయ్యి.. కాలుకు కాలు.. తలకు తల అన్న రీతిలో స్పందిస్తామని హెచ్చరించారు. ఇదే విషయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ టిడిపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రశాంతతకు మారుపేరైన హిందూపురంలో ఈతరహా రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తాయని కావున వేణురెడ్డి పై కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సతీష్, నాయకులు నెట్టెప్ప, భాస్కర్, వెంకటేష్, నంబూరు సతీష్, దుర్గా నవీన్, యుగంధర్ మొదలగు వారు పాల్గొన్నారు. కాగా ఈవిషయంపై డిఎస్పి మహేష్‌ను వివరాలు కోరగా ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

హిందీ మాధ్యమ పాఠశాల ఏర్పాటు చేయండి

హిందూపురం టౌన్ మార్చి 17 ప్రభాతవార్త

వినతి పత్రం ఇస్తున్న నాయకులు

హిందూపురం మండలం తూముకుంట, గోళ్లాపురం పారిశ్రామిక వాడల్లో దాదాపు 20 స్టీలు పరిశ్రమలు ఉండగా ఇందులో ఎక్కువగా బీహార్, యుపి, ఎంపి రాష్ట్రాల నుండి వచ్చిన వారు ఉన్నందున వారి పిల్లల చదువు కోసం తూముకుంట పారిశ్రామికవాడలో హిందీ మాధ్యమ పాఠశాలను ఏర్పాటు చేయాలని కార్మిక నాయకులు ఎమ్మెల్యే రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. ఈ వలస కార్మికులకు చెందినటువంటి దాదాపు 150 మందికి పైగా చిన్న పిల్లలు ఇక్కడ తెలుగు చదువుకోలేక, హిందీ పాఠశాల సౌలభ్యం లేకపోవడంతో పిల్లల జీవితాలు అంధకారంలోకి నెట్టే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నేటి బాలురే రేపటి పౌరులు కావున వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేకంగా హిందీ మాధ్యమ పాఠశాల ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్, తుమకుంట పారిశ్రామికవాడ కార్మిక సంఘం అధ్యక్షుడు రవికుమార్, సిపిఐ నాయకులు ఇస్మాయిల్, చలపతి, మారుతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్టాప్ ఏర్పాటు చేయాలని వినతి

గుత్తి, మార్చి 17 ప్రభాతవార్త

వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణ శివారులోని అనంతపురం రోడ్డు వీరారెడ్డికాలనీ సమీపంలో బస్టాప్ ఏర్పాటు చేయాలని సిపిఎం కార్యదర్శి నిర్మల, సిఐటియు కన్వీనర్ మల్లేష్‌లు డిమాండ్ చేశారు. ప్రజల సౌకర్యార్థం ఆర్టీసి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనంతరం ఆర్టీసి డిపో సంబంధిత అధికారి శ్రీపాద, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియాలకు వారు వినతిపత్రం అందచేశారు. తగు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కవిత, అశోక్, శృతి ,లక్ష్మీదేవి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో మంత్రి సవిత చిత్రపటం

రొద్దం . మార్చి 17 ప్రభాతవార్త



తాసిల్దార్ కార్యాలయంలో మంత్రి సవిత చిత్రపటాన్ని అందజేస్తున్న తెదేపా నాయకులు.

తెలుగుదేశం నాయకులు సోమవారం బి సి సంక్షేమ శాఖ మంత్రి సవిత చిత్ర పటాలను ప్రభుత్వ కార్యాలయాల్లో అందజేశారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం అధ్యక్షుడు పి సిద్ధన్న ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎం జి బి రెసిడెన్షియల్ పాఠశాలలో మరియు ఒకటి రెండు సచివాలయాల్లో పెనుగొండ శాసనసభ్యురాలు బిసిసంక్షేమ శాఖమంత్రి సవిత చిత్రపటాన్ని అందజేసి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పెనుకొండ అన్నపూర్ణేశ్వరి అను నిత్యం పెనుకొండ ప్రజల కోసం పేదల కోసం పరితపించే ఏకైక వ్యక్తి ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ఆకలి తీర్చే స్త్రీ శక్తి వారి కష్టనష్టాల్లో బాధలు పంచుకొనే అక్కగా చెల్లిగా తల్లిగా సహోదరిగా ఇంతటి మహోన్నత వ్యక్తి చిత్రపటాన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇవ్వటం మాఅదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు ఈకార్యక్రమంలో మాజీజెడ్పిటిసి ఈచిన్నప్పయ్య లక్ష్మీనారాయణ, తిరుపాల్‌నాయుడు, లింగప్ప, ఉమాశంకర్, గోవి, సోమశేఖర్ శ్రీనివాసులు రామాంజనేయులు నాగార్జున కదిరప్ప నరసింహులు సుబ్బరాయప్ప లక్ష్మీనారాయణ తెదేపా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిర కరపత్రాలు విడుదల

ధర్మవరం రూరల్ మార్చి 17 ప్రభాతవార్త

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం మార్చి 23 తారీఖున కాలేజ్ సర్కిల్ నందుగల ప్రభుత్వ పాఠశాల న్నయదు ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు అధ్యక్షులు జయసింహ, నాగభూషణం సుదర్శన గుప్తాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కీర్తిశేషులు కొత్తపల్లి ఉల్లక్కి రెడ్డి జ్ఞాపకార్థం కొత్తపల్లి సరస్వతమ్మ కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరించుకున్నట్లు తెలిపారు. శిబిరంలో కంటి ఆపరేషన్లకు అర్హులైన వారికి ధర్మవరం రోటరీ క్లబ్ మిడ్ టౌన్ సహకారంతో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి నందు ఉచితవైద్య కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు ఆపరేషన్లకు వచ్చు వారు ఏదైనా గుర్తింపు కార్డుతో రెండు పాస్ పోర్ట్ వెంట తీసుకొని రాగలరని ఎంపికైన వారికి ఉచిత ప్రయాణంతో పాటు వసతి, భోజనం, సౌకర్యం కల్పించినట్లు వారు తెలిపారు కంటి వైద్య నిపుణులతో లెన్స్ వేయించుకున్న వారికి ఉచిత కంటి అద్దాలు అందజేయనునట్లు తెలిపారు.

త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడండి కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి (కలెక్టరేట్), మార్చి 17, ప్రభాతవార్త

వీడియో కాన్ఫరెన్స్ తో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, జేసీ

జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి త్రాగునీరు, వడగాల్పులు, పి4 సర్వే, రీ సర్వే, పిజిఆర్ఎస్ తదితర అంశాలపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలతో, మున్సిపల్ కమిషనర్లతో తదితరులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఈ వేసవిలో వడగాల్పులు, ఎండలు ఎక్కువగా ఉంటాయని విపత్తుల శాఖ హెచ్చరికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో త్రాగునీటి సమస్య తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి నీటిఎద్దటి లేకుండా మున్సిపల్ కమీషనర్లు, ఆర్ డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అవసరమైన చోట చలివేంద్రాల ఏర్పాటుకు ఆయా ప్రాంతాలను గుర్తించాలన్నారు. కలెక్టరేట్ లో త్రాగునీటిని పరిక్షింపచేయాలని చలివేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే మూడు నెలలు ఎంతో కీలకమని, ముందే త్రాగునీటి సరఫరా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఆర్ డబ్ల్యూఎస్, ఈవోపిఆర్డిలు తమ పరిధిలో ఉన్న త్రాగునీటి వనరులపై పూర్తి సమాచారం కలిగివుండాలన్నారు. త్రాగునీటి సరఫరాలపై ఎక్కడా ప్రతికూల వార్తలు రాకూడదని స్పష్టం చేశారు. జిల్లాలోని అందరు ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్లు సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలి పి4 క్యూఆర్ కోడ్ ప్రశ్నావళి సర్వే పూర్తి చేయాలి ఆదేశించారుపి 4 మోడల్ సర్వే,ఇంటి నుండి పని, ఏపీ నాన్‌రెసిడెంట్సి, సిటిజెన్ డెత్ ఆడిట్ రిపోర్ట్,సిటిజన్ ఈకేవైసీ మొదలైన అంశాలపై సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే కార్యక్రమం త్వరిత గతను పూర్తి చేయాలని తెలిపారు.అన్ని సచివాలయాలలో పిజిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ ప్రారంభించబడాలి. అందరూఎంపీడీవోలు మున్సిపల్‌కమిషనర్లు, తహశీల్దార్లు పంచాయతీ కార్యదర్శిలు, అడ్మిన్ కార్యదర్శితో సమన్వయం చేసుకోవాలని, ఐ

03ATP17_03ATP17.qxd 17-03-2025 PM 11:24 Page 1

సవేరా హాస్పిటల్ పై చర్య తీసుకోకుంటే ఆరోగ్యశ్రీని రద్దు చేయండి : సిపిఐ

అనంతపురం మార్చి 17 ప్రభాతవార్త అనంతపురం సవేరా హాస్పిటల్ ఆరోగ్యశ్రీ ఉన్నప్పటికీ ఆరోగ్యశ్రీ వైద్యం అందించకుండా పేద ప్రజల రక్తం జలగల వలే పీలుస్తున్న సవేరా హాస్పిటల్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డి.ఆర్వో,డిఎంహెచ్ఓ వినతిపత్రం ఇచ్చినప్పటికీ చర్యలు తీసుకోకుండ నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయంలో సిపిఐ నగర కమిటీ ఆందోళన నిర్వహించింది.ఈ సంధ్భంగా సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ అనంతపురము నగరంలోని కల్పనాజోష్ కాలనీలో నివాసమున్నటువంటి యస్. శివప్రసాద్ తనీ వ వ్యక్తిగత పని మీద కల్యాణదుర్గం వెళ్ళడం జరిగింది. అక్కడ జనవరి 27వ తేదీ మధ్యాహ్నం 2 గం లకు ఆర్టీసి బస్సు ప్రమాదం జరిగి తన ఎడమకాలు నుజ్జునుజ్జు అయ్యి కేర్ క్యూర్ హాస్పిటల్లో చికిత్స పొందు తున్నాడు. అతని భార్య సేవలు చేస్తున్న ఆమెకు జనవరి 28వ తేదీన రాత్రి 11 గంటలకు ఆమెకు ఛాతిలో నొప్పిరాగా అక్కడ కేర్ క్యూర్ హాస్పిటల్లో వున్న డాక్టర్లు ఇసి. పరీక్ష చేసి ఆమెకు హార్ట్ ప్రాబ్లమ్ వుందని ఆసుపత్రి సిబ్బంది తెలుపగా, కిమ్స్ సవీర హాస్పిటల్ నందు డాక్టర్గా వున్న సందీప్ గారికి ఫోన్ ద్వారా చెప్పగా ఈమెను హాస్పిటల్ అంబులెన్స్ ద్వారా సవీర హాస్పిటల్ నందు అడ్మిట్ చేయడం జరిగింది. అక్కడ హాస్పిటల్ యాజ మాన్యం పేషంట్ తరపున వచ్చిన వారితో ఆధార్కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు తీసుకొని నమోదు చేసుకొని పేషంట్ సుజాత గారికి 2డి ఏకో పరీక్ష, ఇసిజి మరియు మందులు ఇవ్వడం జరిగింది. 2డి ఎకో పరీక్షలో ఆమెకు హార్ట్ ప్రాబ్లమ్ వుంది యాంజియోగ్రామ్ చేయాలని డబ్బులు కట్టమని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్యం అందించాలి కదా. ఎందుకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు అని అడుగగా మా హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ కింద చికిత్స చేయము, మీరు డబ్బులు కట్టి వేరే హాస్పిటల్కు తీసుకువెళ్ళమని హాస్పిటల్ వారు చెప్పడంతో అర్ధరాత్రి 2 గంటల సమయ ంలో వారు చికిత్సకు రూ.5,000/ లు చెల్లించి ప్రాణాపాయ స్థితిలో వున్న సుజాతను సాయినగర్ వ క్రాస్ లోని మార్క్ హాస్పిటల్ నందు అడ్మిట్ చేయగా వారు వెంటనే ఆరోగ్యశ్రీ కింద యాంజియోగ్రామ్ చేసి ఒక స్టంటు వేయడం జరిగింది. కనుక ప్రాణా పాయ స్థితిలో వున్న పేషంట్ను ప్రభుత్వం నిబం ధనల ప్రకారం ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యం అంది ంచాల్సి సవీరా హాస్పిటల్ యాజ మాన్యం మీద పేద ప్రజల ప్రాణా లతో చలగాటం ఆడుతున్న హాస్పిట ల్ యాజమా న్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తు ఫిబ్రవరి 6వ తేదీన డి.ఆర్.ఓ మలోల గారికి సదరు విషయానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. డి. ఆర్.ఓ,డి.యం అండ్ హెచ్.ఓ పంపడం జరిగింది. ఇంకా ఆలస్యమోతుంటే 15 రోజుల తరువాత డి.ఎం. అండ్ హెచ్.ఓ ఆఫీసు దగ్గర ఇదే విషయమై ధర్నా చెరువం జరిగింది. కనుక పేషంట్లపై నిర్లక్ష్యం వహిస్తున్న కిమ్స్ సవీర హాస్పిటల్ యాజమాన్యం వారికి ఆరోగ్యశ్రీ రద్దుచేసి వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి రమణ, అల్లీపీరా,ఏ ఐ వైఫ్ జిల్లా అధ్యక్షులు కోటిరేశ్ ఉప్పా అధ్యక్షుడు దేవేంద్ర కార్యవర్గ సభ్యులు సుందారజు నారాయణ స్వామి ఖాజా మున్నా రాజా చాంద్బాషా,యువజన సమాఖ్య నగర కార్యదర్శి శ్రీనివాస్ తదితరాలు పాల్గొన్నారు..

కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

'పది' పరీక్షా కేంద్రాల్లో మానవత్వం కరువైందా..?

- ఉదయం 8.50 గంటలకే కేందాల నుండి పేరేంట్స్‌ను బయటకు పోలీసులు

- మా రూం ఎక్కడంటూ హాల్‌టికెట్లతో విద్యార్థుల టెన్షన్ టెన్షన్

పామిడి, మార్చి 17 ప్రభాతవార్త

'పది' పరీక్షా కేంద్రాల్లో మానవత్వం కరువైందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 'పది' పరీక్షా కేంద్రాలకు తమ తమ పేరెంట్స్‌తో ఎంతో ఉత్సాహంగా చేరుకున్న విద్యార్థినీ విద్యార్థులకు రూముల నెంబర్లు సరిగా కనిపించకపోవటం ఏ రూంలో ఎంతమంది పరీక్షలకు హాజరవుతారో తెలియజేసే నోటీస్ బోర్డు ఒకటే కావటం ఉదయం 9.30 గంటలకు పరీక్షా సమయం అయినప్పటికీ 8.50 గంటలకే పేరెంట్స్‌ను పోలీసులు బయటకు పంపిస్తున్న తరుణంలో తాము ఏ రూంలో పరీక్ష రాయాలో తెలుసుకోలేక వారంతా ఆందోళన చెందుతూ టెన్షన్ టెన్షన్‌గా అటు ఇటు పరుగులు తీస్తూ కనిపించటమే అందుకు నిదర్శనం. 'పది' పరీక్షలు సోమవారం ప్రారంభం కాగా టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 280, జూనియర్ కళాశాలలో 130, ఎస్ఎఫ్ఎస్‌లో 187, శ్రీ సరస్వతీ విద్యామందిరంలో 199 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరవ్వగా జూనియర్ కళాశాలలో ఇద్దరు శ్రీ సరస్వతీ విద్యామందిరంలో ముగ్గురు, ఎస్ఎఫ్ఎస్‌లో ఒకరు పరీక్షలకు గైర్హాజరు అయినట్లు సంబందిత అధికారులు తెలియజేశారు. పాలకులు, రాజకీయపార్టీల నాయకులు, అధికారులు ప్రతిఒక్కరూ ప్రతిఒక్కరికీ ఎవరికి వారు తమకు తొచినంత సహాయం సహకారం అందిస్తూ సేవా దృక్పదంతో ముందుకెళ్ళాలని ప్రకటిస్తున్నారే కానీ ఆచరణలో మాత్రం పాటిస్తున్న దాఖాలాలు లేవన్నది జగమెరిగిన సత్యం. 'పది' పరీక్షా కేంద్రాల్లో తమకు ఏ రూం పడింది అదెక్కడుందో చూపించి వెళ్తారు అనుకున్న పేరెంట్స్‌ను పోలీసులు బయటకు పంపించటం కారణంగా ఎవరెవరికి ఏఏ రూంలు వచ్చాయి అవెక్కడున్నాయోనంటూ విద్యార్థినీ విద్యార్థులు ఆందోళనకు గురవుతూ పరుగులు తీస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులేమో క్వశ్చన్ పేపర్లని పోలీస్‌శాఖ అధికారులేమో పేరెంట్స్‌ను బయటకు పంపించటంలో బిజీ బిజీగా కారణంగా ఆయాప్రాంతాలో మానవత్వం కరువైందన్నది పలువురి వాధన. ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణతను సాధించాలని సంబందిత ఉన్నతాధికారులు ఒకవైపు ప్రకటిస్తున్నప్పటికీ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థినీ విద్యార్థులు వారి పేరెంట్స్ పట్ల అటు విద్యాశాఖ ఇటు పోలీసుశాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించటం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నిస్తున్నారు. భానుడి తాపానికి విలవిలలాడుతూ పరీక్షా కేంద్రాలకు చేరుకున్న విద్యార్థినీ విద్యార్థులకు గదుల్లో సరైన వెలుతురు, గాలి, త్రాగునీరు, మెడికల్‌కిట్ ఇతరత్ర సౌకర్యాలు అరకొరగా ఉండటం అంతకుముందు సమయం ఉన్నప్పటికీ తోడుగా వచ్చిన పేరెంట్స్‌ను బయటకు పంపటం కారణంగా వారంతా ఆందోళనకు గురవ్వటం ఇక్క ప్రశాంత వాతవరణం ఎక్కడుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

నాటు సారా తయారీ సామాజిక ఆరోగ్య నష్టాన్ని కలిగిస్తుంది..

ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ సత్యనారాయణ

అనంతపురం వైద్యం మార్చి 17 ప్రభాతవార్త

నాటు సారా తయారీ విక్రయించడం ద్వారా సామాజికంగా ఆరోగ్యపరంగా నష్టాన్ని కలగజేస్తుందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండలం వేపచెర్ల తండాలోని ప్రజలకు నాటు సారా నిర్మూలన, నష్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా తయారీ, విక్రయాలు మరియు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, సామాజిక , చట్టపరమైన దుష్ప్రభావాల గురించి వివరించారు. నాటుసారా పూర్తిగా నిషేధించాలనే లక్ష్యంతో గ్రామస్థులను ఈ కార్యకలాపాల నుండి పూర్తిగా విరమించుకునేలా ప్రోత్సహించడం జరిగిందని అలాగే, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నవోదయం 2.0" కార్యక్రమం ఉద్దేశ్యాలు, ప్రయోజనాలు, దీని ద్వారా ప్రజలకు అందించే మద్దతు, పునరావాస ప్రణాళికలను తెలియజేశారు. దీనితో పాటు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు కలాజాత బృందం తో జానపద గీతాల ద్వారా గ్రామ ప్రజలకు కనువిప్పు కలిగించే కార్యక్రమాలు చెపట్టారు. అనంతరం ప్రజల చేత సామూహికంగా "నవోదయం ప్రతిజ్ఞ" చేయించి నవోదయం పోస్టర్" ను ఆవిష్కరించి, 14405 టోల్ ఫ్రీ నంబర్ గురించి విస్తృత ప్రచారం నిర్వహించారు.

నవోదయం కార్యక్రమంలో నాటు సారా నిర్మూలన పై అవగాహన కల్పిస్తున్న అబ్కారీ శాఖా అధికారులు

ఇంటీ పన్నుల వసూళ్ళు నెలాఖరుల కల్లా పూర్తి చేయాలి

వేసవికాలంలో ఎక్కడ తాగునీటీ సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి - పంచాయితీ కార్యదర్శులో సమావేశం డియల్‌పిఓ విజయ్‌కుమార్

సమావేశం నిర్వహిస్తున్న డియల్‌పిఓ విజయ్‌కుమార్

అనంతపురం రూరల్, మార్చి 17ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల పం చాయితీల్లో ఇంటీ పన్నులు నెలాఖర్లల వంద శాతం పూర్తి చేయాలని ఈఓఆర్‌డి, పంచాయి తీ కార్యదర్శులకు డియల్‌పిఓ విజయ్‌కుమార్ తెలియ జేశారు. సోమవారం చాంబర్‌లో ఆయన ఈఓఆర్‌డి వెంకటనాయుడు, గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శులు హిదయ తుల్లా,ప్రవీ ణ్‌బాబు, శ్రీధర్‌రావు,బాబాఫకృద్దీన్,గ్రేడ్5 కార్యదర్శులు పవన్‌కుమార్ ,ప్రవీ ణ్‌కు మార్‌లతో సమావేశం నిర్వహించి,పంచాయితీలోని వెబ్సైట్‌లో గ్రామ పంచాయితీలకు సంబందించిన ఇంటీ పన్నుల వివరాలు, పన్నే తరాలు, మరియు గ్రామ పంచాయితీ ప్రొఫైల్‌కి సంబందించిన అన్ని వివరాలు నమోదుపై వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇంటీ పన్నులు పంచాయితీ సర్వేలు నెలాఖ ర్లకు కల్లా వంద శాతం పూర్తి చేయాలని వివరాలు నమోదులో ఎటు వంటీ తప్పులు లేకుండా చూడాలన్నారు. అదే విధంగా కార్యదర్శులు సకా లంలో విధులకు హాజరై ఎవరి పనులు వారు నిర్వహించుకుని పంచా యితీ లో ఎటువంటీ సమస్యలు తలేతకుండా తగు చర్యలు తీసుకుని ఆదే విధంగా వేసవి కాలంలో ఎక్కడ తాగునీటి సమస్య రానివ్వకుండా జాగ్రత్తగా చూసు కోవాలని వారికి తెలియజేశారు.

ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణి

పంపిణీకి సిద్ధంగా ఉంచిన సైకిళ్లు

కూడేరు, మార్చి 17 ప్రభాతవార్త

సుదూర ప్రాంతాల నుంచి నడుచుకుంటూ వచ్చి విద్యనభ్య సిస్తున్న విద్యా ర్థుల కోసం ఆర్డీటీ సంస్థ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. సోమవారం మండల పరి ధిలోని ఇప్పేరు గ్రామంలోని మం డల పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న అంతరగంగ, నాగిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన పదిహేను మంది విద్యార్థులకు ఆర్డీటీ సంస్థ సిబ్బంది చేతుల మీదుగా 15సైకిళ్లను అందిం చా రు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సాయికృష్ణ, సంస్థ ఆర్డీ కృష్ణవే ణి, ఏటీఎల్ నల్లపరెడ్డి, సంస్థ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉచితంగా వినికిడి నివారణ యంత్రాల అందజేత

అనంతపురం వైద్యం మార్చి 17 ప్రభాతవార్త

రాష్ట్రీయ బాలల స్వస్థత కార్యక్రమంలో భాగంగా వినికిడి లోపం కలిగిన వంద మంది చిన్నారులకు ఉచితంగా వినికిడి నివారణ యంత్రాలను అందజేశారు

కార్యక్రమ అధికారి నారాయణ స్వామి ఆధ్వర్యంలో దివ్యంగా మాసోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారుల్లో వినికిడి లోపాన్ని గుర్తించి వారికి నివారణ యంత్రాలను అందించామని ఆయన తెలిపారు ఇప్పటివరకు 4,000 మంది పైగా చిన్నారులకు వినికిడి సమస్య ఉన్నట్లు గుర్తించి వారిలో 2000 మంది పైగా వినికిడి నివారణ యంత్రాలను ఉచితంగా అందజేశామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డా. రాజేష్ ,చిన్నపిల్లల వైద్య నిపుణులు డా. శ్రీవిద్య ,మేనేజర్ రజిత , ఆడియోలజిస్ట్ గీత,దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ రవితేజ , ప్రోగ్రామింగ్ మేనేజర్ రాజు డిస్ట్రిక్ కోఆర్డినేటర్ గోపిక సక్షయం జిల్లా కన్వీనర్ పవన్ కుమార్ డి ఈ ఈ సి సిబ్బంది పాల్గొన్నారు

పత్రికా విలేకరిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

అనంతపురం, మార్చి 17, ప్రభాతవార్త బ్యూరో

నిన్నటి రోజు కళ్యాణదుర్గం పట్టణంలో ప్రజాశక్తి విలేకరి రాఘవేంద్రపై, సాబ్జాన్ అనే ఓ కరెంటు కాంట్రాక్టర్ దాడిని సిపిఎం జిల్లా కమిటీ ఖండిస్తు న్నది. మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్టలో ఓ వ్యవసాయ పోలంలో కరెం టు ట్రాన్స్ ఫార్మర్ తీసుకెళ్లడానికి వెళ్లి కాంట్రాక్టర్ సాబ్జాన్ పై అప్పటి రైతు పోలిసులు పిర్యాదు చేసిన ఈ విషయాన్ని రాఘవేంద్రనే తోటి మీడియా మిత్రులకు పోటోస్ విడియోలు పంపించాడనే విలేకరిపై నిన్నటి రోజున బళ్లారి మిట్టపై దాడి చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య బద్దంగా ఓ రైతు ఆవేదనను న్యూస్ కవరేజ్ చేసిన రాఘవేంద్ర పై దాడి చేయడం చూస్తే దొంగల దాడి లా ఉందన్నారు. పోలీసులు దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి భాదిత విలేకరి రాఘవేంద్ర కు న్యాయం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ కోరుతున్నది.

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చిన్న పిల్లల శాస్త్ర చికిత్స విభాగం ప్రారంభం

చిన్నపిల్లల శస్త్ర చికిత్స విభాగాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం వైద్యం మార్చి 17 ప్రభాతవార్త

చిన్నపిల్లల శస్త్ర చికిత్స విభాగాన్ని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సోమ వారం ప్రారంభించినట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ వెంకటేశ్వరరావు లు ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నపిల్లల్లో శస్త్ర చికిత్సలు నిర్వహించడానికి అవసరమైన అన్ని వైద్య పరికరాలు సూపర్ స్పెషాలిటీలో అందుబాటులో ఉన్నాయని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

22న మండల సర్వసభ్య సమావేశం

అనంతపురం రూరల్,మార్చి17ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 22వ తేది శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని కావున మండలంలోని ఎంపిటిసిలు, జెడ్ పి టిసి,సర్పంచులు,మండల స్థాయి అధికారులు,పంచాయితీ కార్యదర్శులు పంచాయితీలో జరిగిన అభివృద్ధి పనులకు సంబందించిన వివరాలు ఆదే విధంగా గ్రామాల అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు సిద్ధం చేసుకోని హాజరు కావాలని ఎంపిడిఓ దివాకర్ తెలిపారు.

19 నుంచి రూరల్‌లో ఆధార్ క్యాంపులు

అనంతపురం రూరల్,మార్చి17ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని గ్రామ సచివాలయంలో ఈ నెల 19 నుంచి ఆధార్ క్యాంపులు నిర్వహించి ప్రజలందరికి ఆధార్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని మండల అధికారులు,పంచాయితీ కార్యదర్శులు తెలిపా రు.19న ఉప్పరపల్లి,20న అనంత రూరల్ 1,21న అనంత రూరల్ 2,25న రుద్రంపేట 1,కక్కలపల్లి కాలనీ1, రాచానపల్లి,కక్కలపల్లి రూరల్ గ్రామ పంచాయితీలో నిర్వహించడం జరుగుతుందని,ఆదే విధంగా 27న రుద్రం పేట3,కురుకుంట,ఎన్ఎన్‌కుంట, కాటీగానికాల్వ,28న రుద్రంపేట4 ,కామారుపల్లి,ఎన్ఎన్‌కుంట,ఆలమూరు గ్రామ పంచాయితీలోని సచివాల యాల్లో ఈ ఆధార్ సెంటర్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని కావున ఈ అవకాశంను గ్రామ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్ తెలియజేశారు.

అఖిల భారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో విలీన సంస్థల కరపత్రాలు విడుద

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

కూడేరు, మార్చి 17 ప్రభాత వార్త

20వ తారీఖున గుంటూరులో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘంలోకి రెండు సంస్థలు విలీనం కాబోతున్న సందర్భంగా కూడేరు మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు విడు దల చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూడేరు సంఘం జిల్లా కోశాధికారి రాయుడు, అరు ణోదయ సాంస్కృతిక సమైక్య మండల కార్యదర్శి కామ్రేడ్ రాజేష్, కామ్రేడ్ లక్ష్మి, అమ్మ కాలనీ సుభాష్, వేణుగోపాల్, కమ్మరి కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

అనంతపురం, మార్చి 17, ప్రభాతవార్త బ్యూరో

నిన్నటి రోజు కళ్యాణదుర్గం పట్టణంలో ప్రజాశక్తి విలేకరి రాఘవేంద్రపై, సాబ్జాన్ అనే ఓ కరెంటు కాంట్రాక్టర్ దాడిని సిపిఎం జిల్లా కమిటీ ఖండిస్తు న్నది. మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్టలో ఓ వ్యవసాయ పోలంలో కరెం టు ట్రాన్స్ ఫార్మర్ తీసుకెళ్లడానికి వెళ్లి కాంట్రాక్టర్ సాబ్జాన్ పై అప్పటి రైతు పోలిసులు పిర్యాదు చేసిన ఈ విషయాన్ని రాఘవేంద్రనే తోటి మీడియా మిత్రులకు పోటోస్ విడియోలు పంపించాడనే విలేకరిపై నిన్నటి రోజున బళ్లారి మిట్టపై దాడి చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య బద్దంగా ఓ రైతు ఆవేదనను న్యూస్ కవరేజ్ చేసిన రాఘవేంద్ర పై దాడి చేయడం చూస్తే దొంగల దాడి లా ఉందన్నారు. పోలీసులు దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి భాదిత విలేకరి రాఘవేంద్ర కు న్యాయం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ కోరుతున్నది.

20న మండల పూజ ఉత్సవం

పామిడి, మార్చి 17 ప్రభాతవార్త

శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రం నందు ఈనెల 20న గురువారం శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, శ్రీ బాల స్వామీజీ వారి అనుగ్రహంతో మండల పూజ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీశ్రీ గురు దత్త సేవా సమితి సభ్యులు ఎన్ఎస్ఎం శ్రీధర్, ఎం.హెచ్.లక్ష్మినారాయణరెడ్డి, శ్రీరాములు, అర్చకులు అమరేంద్ర నెడొక ప్రకటనలో తెలిపారు. ఉదయం శ్రీ మహా గణపతి పూజ, నవగ్రహ దేవతలకు విశేష పంచామృత అభిషేకం, అర్చనలు, శ్రీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి గోపురం కలశ అభిషేక పూజ, మద్యాహ్నం నవగ్రహ శాంతి హవనం, పూర్ణాహుతి, మహా మంగళహారతి అనంతరం అన్నప్రసాదం చేయటం జరుగుతుందన్నారు. ఈ మహత్తర దైవ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన వారు 9441166600, 9059774132, 9398520472, 9553614772లను సంప్రదించాలని కోరారు.

సైన్స్ సందర్శనా స్థలాల పర్యటనకు సిద్ధం కండి

అనంతపురం న్యూటౌన్, మార్చి 17 ప్రభాతవార్త

ఎస్‌పిడి ఆదేశాలమేరకు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని, శాస్త్రీయ పరిశీలనను పెంపొందించడం కోసం " సైన్స్ ఎక్స్‌పోజర్ విసిట్ " మంజూరైంది, జిల్లా స్థాయి, మండల స్థాయి సైన్స్ ఫెయిర్స్‌లో పాల్గొన్న విద్యార్థులకు, ఇన్స్పైర్ మనక్‌లో సెలెక్ట్ అయిన విద్యార్థులకు ప్రాధాన్యతనిస్తూ పాఠశాలల్లో సైన్స్ పట్ల కొంత ఉత్సాహాన్ని చూపుతూ చురుకుదనం గల విద్యార్థులను ఎంపిక చేసి వారికి సైన్స్ ఎక్స్పోజర్ కు గాను, కొందరిని సర్ విశ్వేశ్వరయ్య మ్యూజియం బెంగళూర్‌కు, మరికొందరిని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌ను సందర్శించడం కోసం జిల్లా విద్యాశాఖ, జిల్లా సమగ్ర శిక్ష వారి సౌజన్యంతో ప్రణాళిక వేస్తోందని జిల్లా సైన్స్ అధికారి బాలమురళీ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మన జిల్లాకుగాను సుమారు 600 మంది విద్యార్థులకు ఈ సైన్స్ ప్రదేశాల పర్యట నకు అవకాశం కలదన్నారు.

కావున సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ ఈ విషయాన్ని గమనించి, విద్యార్థులను ప్రోత్సహించి, వారికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని, ఈ విషయంగా ఏవైనా సందేహాలు వున్నచో జిల్లా సైన్స్ అధికారిని సంప్రది ంచాలని జిల్లా విద్యాశాఖాధికారి బి.ప్రసాద్‌బాబు, అదనపు ప్రాజెక్టోకో ఆర్డినేట ర్ శైలజ ఒక ప్రకటనలో తెలిపారు.

10వ తరగతి పరీక్షలు ప్రారంభమైన

- ఎంఈఓ నరసింహరాజు

ఎంఈఓ నరసింహరాజు

శింగనమల, మార్చి 17 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులకు సోమవారం నుంచి పరీక్షలు ప్రారంభమైనట్లు ఎంఈఓ నరసింహరాజు తెలిపారు. ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో మొత్తం 140 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 139 మంది హాజరయ్యారని, ఒకరు గైర్హాజరయ్యారని, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 293 మంది హాజరు కావాల్సి ఉండగా, 292 మంది హాజరైనట్లు ఒక్కరు గైర్హాజరైనట్లు, జూనియర్ కళాశాలలో 137 మందికిగాను 137 మంది హాజరైనట్లు ఆయన తెలిపారు. ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు.

సబార్డినేటర్ కోటేశ్వరమ్మకు ఘన సన్మానం

కోటేశ్వరమ్మను సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల, మార్చి 17 ప్రభాతవార్త

రాష్ట్ర శాసనసభ కార్యాల యంలో సబార్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న కోటేశ్వరమ్మ ఈ నెల 30వ తేది పదవి విరమణ చేస్తున్న సందర్భ ంగా సోమవారం శాసనసభ ఆవరణలో మహిళా శాసనసభ్యులందరితో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కలిసి ఆమెకు కొత్త దుస్తులు అందించి శాలువాతో సన్మానించారు.

ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు అందించిన ఎంఎస్ఎస్ సాధిక్

ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు అందిస్తున్న ఎంఎస్ఎస్ సాధిక్.

అనంతపురం రూరల్, మార్చి17ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీలోని చంద్రబాబు నగర్‌లో గల రహమతే మజీద్‌లో సోమ వారం వైసిపి పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర జాయి ంట్ కార్యదర్శి ఎంఎస్ఎస్ సాధిక్‌పలి ఉపవాసం ఉన్న ముస్లీం సోదరులకు,పిల్లలకు ఇఫ్తార్ విందు అందించి అదే విధంగా ఉపవాసం ఉన్న అందరికి కొబ్బరి బోండలు కుటుంబ సభ్యులతో కలసి పంపిణీ చేశారు.

04ATP17_04ATP17.qxd 17-03-2025 PM 11:05 Page 1

భూ పుత్రుల ప్రగతి సోపానాలు.... రైతు రథాలు.

రైతు రథం పునరుద్ధరణకు ప్రభుత్వ విప్ కాలవ విజ్ఞప్తి.

రాయదుర్గం, మార్చి 17 ప్రభాతవార్త:

రైతు అవసరాలకు అనుగుణంగా మండలానికి 50రైతు రథాలు(ట్రాక్టర్స్) మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విన్నవించారు. రాష్ట్ర అసెంబ్లీలో సోమవారం రైతు సమస్యలపై ఆయన మాట్లాడుతూ 2014-19 టిడిపి పాలనలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు అధిక ప్రాధ్యానత ఇచ్చామన్నారు రైతుల సౌకర్యార్థం 113 పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. తరువాత వైకాపా ప్రభుత్వం వాటిని పక్కన పెట్టి రైతాంగానికి తీరని ద్రోహం చేసిందని విమర్శించారు. మైక్రో ఇరిగేషం క్రింద డ్రిప్, స్పింక్లర్లపై కేంద్రం సబ్సిడీ రూపంలో ఇచ్చిన నిధులు కూడా ఖర్చు చేయాలేదని ఆరోపించారు. దీనివల్ల తక్కువ వర్షపాతమున్న రాయలసీమ ప్రాంతం రైతులు ఎక్కువ నష్టపోయారని వివరించారు. పండ్ల తోటల సాగుపై ఎక్కువ ఆధారపడ్డ సీమ రైతులు సాగునీటి కొరత వల్ల డ్రిప్, స్పింక్లర్ వ్యవసాయం చేస్తూ వస్తున్నారన్నారు. అనంతపురం జిల్లా ప్రజా నీకం ఇబ్బందులు గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు 10 ఎకరాలున్న సరే నిబంధనలు సడలిస్తూ సామాజిక ఫించన్ మంజూరు చేయాలని హర్షం వ్యక్తం చేశారు. సీమ అనావృష్టి పరిస్థితులను గుర్తించి పది ఎకరాల మెట్టు కంటే ఎక్కువున్న రైతులకు కూడా నిబంధనలు సడలించి 90 శాతం డ్రిప్ అమలు చేయాలని సంబంధిత మంత్రికి కాలవ విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ

రైతు రథం పునరుద్ధరణ...కూటమి ప్రభుత్వం అధికారంలో రావడం, రైతు బాంధవుడిగా పేరుపొందిన చంద్రబాబు మరోసారి ముఖ్య మంత్రి కావడంతో పాత పథ కాలు పునరుద్ధరింపబడతాయనే విశ్వాసం రైతుల్లో నెలకొందన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యాంత్రికరణను ముఖ్యమంత్రి ఎంతగానో ప్రోత్సహిస్తూ వస్తున్నారన్నారు. ముఖ్యంగా 2014-19 టిడిపి పాలనలో రైతు రథం పథకం ద్వారా సబ్సిడిపై ట్రాక్టర్లు పంపిణీ చేశామన్నారు. తిరిగి ఈ పథకాన్ని పునరుద్ధరించి వచ్చే వార్షిక సంవత్సరం నుండి మండలానికి కనీసం 50 ట్రాక్టర్లు మంజూరు చేయాలనని కోరారు.

టీచర్ నాగేంద్రపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, గ్రామస్తుల ఫిర్యాదు

అనంతపురం రూరల్, మార్చి 17 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం చియ్యేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు బూడిద నాగేంద్రపై అనవసరంగా అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎల్లన్న, చియ్యేడు గ్రామాస్తులు సోమవారం జిల్లా కలెక్టర్, ఎస్పీలను వేర్వేరుగా కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు బూడిద నాగేంద్ర మా చియ్యేడు గ్రామంలో గత 8 ఏళ్లుగా పనిచేస్తున్నారన్నారు. ఆయన ఇదే పాఠశాలలో పూర్వ విద్యార్థిగా 1994-99 సంవత్సరం వరకు విద్యను అభ్యసించారన్నారు.ఆయన 2017లో అదే పాఠశాలకు సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులుగా వచ్చారన్నారు. ఆయన చియ్యేడు గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి అని, పుట్టకతోనే ఆయన పోలియో వ్యాధి సోకిన వికలాంగుడన్నారు. 2017 నుండి ఇప్పటి వరకు చియ్యేడు పాఠశాలలో పూర్వ విద్యార్థులు, హెచ్ఎం, టీచర్లు, గ్రామస్తుల సహకారంతో పాఠశాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. 1998-99లో పదో తరగతి పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల ప్రధాన ద్వారంను (గేట్)ను రూ.40 వేలుతో నిర్మాణం చేశారన్నారు. అలాగే 1996-07 పదో తరగతి పూర్వ విద్యార్థుల సహకారంతో విద్యార్థులకు సైకిల్‌స్టాండ్‌ను రూ.60 వేలుతో నిర్మాణం చేశారని, 2002-2003 పదో తగరతి పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల ఆవరణంను పార్కు తలపించేలా ఒక్కొక్క సిమెంట్ బెంచ్ రూ.5 వేలు చొప్పున పది సిమెంట్ బెంచీలను రూ.50 వేలుతో ఏర్పాటు చేశారన్నారు.2004-2005 పూర్వ విద్యార్థుల సహకారంతో రూ.70 వేలుతో పాఠశాలలో శ్రీ పుట్టపర్తి నారాయణచార్యుల నామకరణంతో సాంస్కృతిక కళావేదిక నిర్మాణం చేపట్టారన్నారు. 2005-2006 పూర్వ విద్యార్థుల సహకారంతో రూ.50 వేలు విలువ చేసే 110 కుర్చీలను పాఠశాలకు వితరణగా ఇప్పించడం జరిగిందన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు, దాత లు అయిన ఎస్ఐ పూజారి తిరుపాలు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రాజగోపాల్‌రెడ్డి, ఎన్ఆర్ఐ పెద్దగొర్ల లక్ష్మిరెడ్డిల సహకారంతో పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనశాలను రూ.4 లక్షలతో నిర్మించారన్నారు.అలాగే 2003-2003 పాఠశాల పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలకు రూ.20 వేలుతో ప్రధాన ముఖద్వారంపై నేమ్ బోర్డును నిర్మించడం జరిగిం దన్నారు.చియ్యేడు గ్రామానికి చెందిన కెవిఆర్ ట్రస్ట్ నిర్వాహకులు సత్యనారాయణరెడ్డి సహకారంతో రూ.75 వేలుతో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను నిర్మించారన్నారు. అలాగే ఆ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఎడాది పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి నగదు బహుమతులను అందజేం యిస్తున్నారన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు, యువకులు, గ్రామస్తులు సహకారంతో పాఠశాల ఆవరణంలో 1000 మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.పాఠశాలలో చదువుతూ తల్లి లేదా తండ్రిని కోల్పోయిన విద్యార్థులు పాఠశాలకు రాగానే ఉదయం పూట అల్పాహారంను అందించే కార్యక్రమాన్ని తోటి ఉపాధ్యాయుల సహకారంతో చేపట్టడం జరిగిందన్నారు. గత 8 ఏళ్ల నుండి ఆ ఉపాధ్యాయులు బోధిస్తున్న సాంఘికశాస్త్రంలో మంచి మార్కులు సాధించడం జరుగుతుందన్నారు. 2022-2023 విద్యా సంవత్సరం విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రోత్సహించడానికి తన స్వంత ఖర్చులతో విమాన ప్రయాణం చేయిస్తానని ఆ ఉపాధ్యాయుడు హామీ ఇచ్చి, ఆ హామీ ప్రకారంగా ఉత్తమ ఫలితాలు సాధించిన నలుగురు విద్యార్థులను బెంగళూరు నుంచి హైదరాబాద్ వరకు విమాన ప్రయాణం చేయించి, హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు చూడదగిన చారిత్రక ప్రదేశాలను సందర్శింప చేయించారన్నారు. దీనికి హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చార న్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2025-2026లో పదవ తరగతి చదువుతున్న విద్యా ర్థులను ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రోత్సహించ డానికి దొక్కా సీతమ్మ నిత్యాన్నదాన నిలయ సందర్శన విజ్ఞాన విహార యాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ఉత్తమ మార్కులు సాధించిన మొత్తం 8 మంది విద్యార్థులను తన సొంత ఖర్చులతో తూర్పు గోదావరి జిల్లా లంకల గన్నవరంలోని దొక్కా సీతమ్మ నిత్యాన్నదాన నిలయం, అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం, కోస్తా అందాలను విద్యార్థులకు చూపించాలని విహారయాత్రకు సంబంధించిన పోస్టర్లను ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల చేతులు మీదుగా ఆవిష్కరించారన్నారు. అంతే కాకుండా 2022వ సంవత్సరంలో పాఠశాల వార్షికోత్సవంలో ఆ ఉపాధ్యాయులు బాల్య వివాహాలను అరికట్టాలనే ఉద్దేశ్యంతో తానే స్వయం గా రచించిన చిన్నారి పెళ్లి కూతురు అనే లఘు నాటికను ప్రదర్శింపచేసి, ఆ కార్యక్రవ మానికి వచ్చిన అప్పటి ప్రజా ప్రతినిధులతో ప్రశంసలు అందుకున్నారన్నారు. గత ఎడాది ఆగస్టులో పాఠశాల ఆవరణంలో శ్రీ విద్య గణపతి ఆలయాన్ని దాతల సహకారంతో రూ.5 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా పాఠశాల ఆవరణంలో సరస్వతి అమ్మవారి ఆలయ నిర్మాణం కూడా జరిగిందన్నారు. ఆ ఉపాధ్యాయుడు ఇలాంటి ఎన్నో పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలను ముందు ఉండి విద్యార్థుల సంక్షేమం కోసం ఎంతో కష్టపడ్డారన్నారు. ఆ దళిత ఉపాధ్యాయులుకు మంచి పేరు, ప్రఖ్యాతలు రావడంతో సహించలేని, ఓర్వలేని తనంతో అసూయ చెందిన చియ్యేడు గ్రామానికి చెందిన కొందరు గ్రామ ప్రజా ప్రతినిధులు, పోలీసుశాఖలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి కక్షకట్టి ఎలాగైనా అతని గౌర ప్రతిష్టలకు భంగం కలిగించాలని, చదువురాని అమాయకుడు వ్యవసాయం చేసుకునే చియ్యేడు గ్రామ నివాసి ఎం.నాగరాజు అనే దళితుడిని అసరాగా చేసుకొని ఆ ఉపాధ్యాయులపై విద్యాశాఖ మంత్రికి ఫిర్యాదు చేయించారన్నారు. ఆ ఆరోపణలలో ఎలాంటి వాస్తవాలు లేవని విచారణకు వచ్చిన అనంతపురం డిప్యూటీ డీఈవో శ్రీనివాసరావు నివేదికను ప్రభుత్వాన్ని పంపించారన్నారు. ఇదే విషయం పత్రికల్లో కథనాలు వచ్చా యన్నారు. ఆ ఉపాధ్యాయులపై వచ్చిన ఆరోపణలన్నీ అవాస్త వాలేనన్నారు. ఈ విధంగా దళిత ఉపాధ్యాయులుపై అసత్య ఆరోపణలు చేయడం వలన భవిష్యత్తులో మంచి సామర్థ్య ము కలిగిన ఉపాధ్యా యులు చియ్యేడు పాఠశాల కు బోధన కోసం రావడానికి ఇష్ట పడరన్నారు. గతంలో మా చియ్యేడు పాఠశాలలో సామర్థ్యము కలిగిన ఉపా ధ్యాయులు ఉండడం వలన పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా, అడ్వకేట్‌లుగా ఎంతో మంది స్థిరపడ్డారన్నారు. అలాంటి వారిలో ఆ ఉపాధ్యా యులు కూడా ఒకరన్నారు. ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై విచారణ చేయించి చట్టపరమైన చర్యలు తీసుకొని, మా పాఠశాల విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చియ్యేడు గ్రామాస్తులు దాదాపు 20 మంది పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేస్తున్న ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎల్లన్న, గ్రామాస్తులు

భూసేకరణ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 17 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకణ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ రహదారులు, ఏపి ట్రాన్స్‌కో. జెన్‌కో, రైల్వే, పవర్‌గ్రిడ్, తదితర ప్రాజెక్టులకు భూసేకరణపై ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్ 55డి. ఎన్‌హెచ్ 67, ఏపి ట్రాన్స్‌కో, ఏపి జెన్‌కో, రైల్వే, పవర్‌గ్రిడ్, ఏపిఐఐపి, హెచ్ఎన్ఎస్ఎస్, తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, భూమి తప్పగింత పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి భూసేకణలో నెలకొన్న చిన్నపాటి, ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాల న్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల ప రిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక దృష్టి సారించి జాతీయ రహదారుల పనులను చేపట్టాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఒ ఏ.మలోల, ఆర్డీఒ కేశవనా యుడు, తహశీల్దార్లు హరికుమార్‌న మోహన్‌కుమార్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరి ంటెండెంట్ రియాజుద్దీన్, ఎన్‌హెచ్ పిడి తరుణ్‌కుమార్, ఆయా శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

పిజిఆర్ఎస్‌కు వచ్చిన పిటీషన్లకు చట్టపరిధిలో న్యాయం చేయండి

- జిల్లా పోలీస్ కార్యాలయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 82 పిటీషన్లు - జిల్లా ఎస్పి పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 17 ప్రభాతవార్త

ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక పిజిఆర్ఎస్‌కు వచ్చిన పిటీషనర్లకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదేశించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పి ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్య లు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పితో పాటు అదనపు ఎస్పి డి.వి.రమణమూర్తి, మహిళా డిఎస్పి ఎస్.మహ బూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పి జగదీష్

ఎన్ఫోర్స్మెంట్ వర్క్‌లో పోలీసుల డ్రోన్ల వినియోగం

- జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో వాహనాల తనిఖీల సందర్భంగా డ్రోన్లతో నిఘా

అనంతపురం, మార్చి 17 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో జిల్లాలో పోలీసులు డ్రోన్లను వివిధ కోణాలలో ఉపయోగిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, మహిళల భద్రత, ఓపెన్ డ్రింకింగ్ ఇలా ఎన్నో కోణాలలో డ్రోన్లు వినియోగిస్తున్న జిల్లా పోలీసులు తాజాగా ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో వాడుతున్నారు. ముఖ్యంగా వాహనాల తనిఖీలలో డ్రోన్లతో నిఘా ఉంచి లారీలు, లగేజ్ వాహనాలు, భారీ వాహనాలలో ఏమి తరలిస్తున్నారో పసిగడుతున్నారు. వాహనాలపైకి ఎక్కి నిశితంగా తనిఖీలు చేయకుండానే కింద నుండే డ్రోన్లు ఫ్లై చేస్తున్నారు. అంతేకాకుండా రహదారిపై ఒక ప్రదేశంలో నిలబడి డ్రోన్లు ఎగురవేయడం వల్ల ఆ రహదారికి అటు వైపు ఇటు వైపు కిలోమీటర్ల పరిధిల్లో ఏ వాహనాలు వచ్చి వెళ్తున్నాయో రహదారిపై పరిశీలిస్తున్నారు. మైనర్లు వాహనాలు నడిపినా, వాహన చోద కులు హెల్మెట్ ధరిం చకపోయినా, ఓవర్ లోడ్‌తో వెళ్తున్నా ముం దే పసిగట్టి పార దర్శ కంగా చర్యలు తీసుకునే వీలుంద న్నారు. ఈ విధంగా జిల్లా కేంద్రంలోని శివారు రహదారులతో పాటు కళ్యాణదుర్గం సమీపంలోని రహదారిపై సోమవారం డ్రోన్లు ఎగురవేసి నిఘా మరింత పటిష్టం చేశారు.

డ్రోన్ కెమెరాలతో పరిశీలిస్తున్న దృశ్యం

అగ్నిప్రమాదంపై రంగంలోకి ఆర్ఎఫ్ఎస్ఎల్, క్లూస్ టీం నిపుణులు

-ఏడీఏ కార్యాలయం సందర్శించి ఆధారాలు సేకరించిన అధికారులు - ఏడీఏ పిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు, అగ్నిమపక శాఖలు - తప్పిదమా, కుట్ర, ప్రమాదమా అన్న విషయాలపై సమగ్ర విచారణ

ఉరవకొండ, మార్చి 17 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు కార్యాలయంలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు మొదలైంది. అనంతపురంకు చెందిన ఆర్ఎఫ్ఎస్ఎల్ (రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబోరేటరీ) అధికారుల తోపాటు క్లూస్ టీం (ఆధారాల సేకరణ విభాగం) అధికారులు రంగంలోకి దిగారు. సోమవారం ఉదయం కార్యాలయం చేరుకున్న ఆర్ఎఫ్ఎస్ఎల్ సైంటిఫిక్ అసిస్టెంట్లు కె.జయరాజ్, వై.కుళ్లాయమ్మ తొలుత మంటలు చెలరేగిన ప్రదేశాన్ని, ఏడీఏ కార్యాలయం లోని దగ్ధమైన రికార్డుల గదిని, కాలిపోయిన రికార్డులను పరిశీలించారు. స్థానిక యుపీఎస్ సీఐ బి.మహానంది, ఏడీఏ పద్మజతో వివరాలు సేకరించారు. అంతకు ముందు ఉదయాన్నే అనంతపురం నుండి వచ్చిన క్లూస్ టీం అధికారులు నిషిత పరిశీలన చేసి నమూనాలు, ఆధారాలను సేకరించారు. సీఐ బి.మహానంది ఏడీఏ పద్మజతో సమావేశమై ఘటనపై ఆమె వాగ్మూలాన్ని నమోదు చేసుకొని పిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు. అగ్నిమాపకశాఖ హెడ్ కానిస్టేబుల్ వి.లక్ష్మినారాయణ పిర్యాదు తీసుకున్నారు. ఏడీఏ కార్యాలయం పక్కన చెత్తాచెదారానికి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతోనే ఆ మంటలు కార్యాలయంకు పాకి రికార్డు గదిలోని రికార్డులన్నీ దగ్ధమయ్యాయా లేక ఇందులో కుట్ర ఏమైనా దాగుందా, విద్యుత్ తీగల షార్ట్ కావడంవల్ల నిప్పురవ్వలు ఎగిరిపడి మంటలు చెలరే గాయా అన్న విషయమై సమగ్ర విచారణ కొనసాగుతోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో ఉమ్మడి చిత్తూ రు జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులు దగ్ధమైన ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లోనే సంచలనం రేకెత్తించి రాజకీయ ప్రకంప నలు సృష్టించిన విషయం తెలిసింది. ఈక్రమంలో ఏడీఏ కార్యాలయంలో కేవలం రికార్డు గదిలో మాత్రమే మంటలు చెలరేగి రికార్డులన్నీ దగ్ధం కావడాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు సీరియస్‌గా తీసుకు న్నట్లు తెలుస్తోంది. ఆదివారం రాత్రే జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రమాదం జరిగిన ఏడీఏ కార్యాలయాన్ని పరిశీలించిన విషయం తెలిసిందే. కాగా అగ్నిప్రమాదంలో దగ్ధమైనవి కీలక రికార్డులేనని తెలుస్తోంది.

2013కు ముందు రికార్డులు దగ్ధమైనట్లు ప్రాథమిక నిర్ధారణ :

ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో రికార్డు గదిలోని 2013 సంవత్సరం కంటే ముందు నుంచి ఉన్న రికార్డులు కాలిపోయాయని తాము ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చామని ఏడీఏ పద్మజ తెలిపారు. ఈ విషయమై ఏడీఏ సోమవారం విలేఖరులతో మాట్లాడారు. 2021 వరకు డిపార్టుమెంట్ ఆడీట్ పూర్తీ అయిందని ఆ రికార్డులన్నీ మరొక గదిలో భద్రంగా ఉన్నాయన్నారు. తాను బాధ్యతలు స్వీకరించిన 2020 నుండి అన్ని రికార్డులు ఉండటమే కాకుండా ఆన్‌లైన్ కూడా చేయడం జరిగిందన్నారు. తనకు కార్యాలయంలో మంటలు చెలరేగాయని కార్యాలయ సీనియర్ సహాయకుడు చెప్పారని దీంతో స్థానికంగా ఉండే ఏఈఓ కార్యాలయం చేరుకోగా రికార్డు గదిలోంచి మంటలు చెలరేగుతుండటంతో అగ్నిమాపకశాఖకు సమాచారం అందించగా వారు వచ్చి మంటలు అదుపు చేశారన్నారు. ఆదివారం రాత్రి తానే ఉరవకొండకు చేరుకొని కార్యాలయం సందర్శనకు వచ్చిన జిల్లా ఎస్పీ పి.జగదీష్‌కు ఈ విషయాలను వివరించడం జరిగిందన్నారు.

మంటలు చెలరేగిన ప్రదేశాన్ని పరిశీలించిన ఆర్ఎఫ్ఎస్ఎల్ సైంటిఫిక్ అసిస్టెం ట్లు కె.జయరాజ్, వై.కుళ్లాయమ్మ తదితరులు

: ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం

ఏడీఏ పద్మజతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకొంటున్న సీఐ బి.మహానంది

అగ్నిప్రమాదంలో దగ్ధమైన రికార్డుల దృశ్యాలు

హంద్రీనీవాను 6వేల క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయాలి

-3,850 క్యూసెక్కుల మేర వెడల్పు చేయడంవల్ల ప్రయోజనంలేదు - డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువలు పూర్తీ చేస్తేనే ఆయకట్టుకు నీరు - సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్

-కాలువ వెడల్పు పనులు పరిశీలించిన సీపీఎం నాయకులు

ఉరవకొండ, మార్చి 17 ప్రభాతవార్త

హంద్రీనీవా ప్రధాన కాలువను 6,000 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఉరవకొండ మండల పరిధిలోని చిన్నముష్టూరు. ఇంద్రావతి గ్రామాల వద్ద హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులను ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, మండల కార్యదర్శి మధుసూదన్, నాయకులు శ్రీనివాసులు, వెంకటేష్, మురళి, రామాంజి నేయు లుతో కలిసి పరిశీలించారు. 2012 నుండి జిల్లాకు ఎత్తిపోతల ద్వారా హంద్రీనీవాకు నీరు వస్తోందన్నారు. గతంలో ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా ప్రభుత్వం కాలువ వెడల్పు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం మొదటి దశ 3,850 క్యూసెక్కుల సామర్థ్యానికి కాలువను వెడల్పు చేయడానికి పనులు చేపట్టిం దన్నారు. వాస్తవానికి ఇది కాలువను వెడల్పు చేయడం కాదని గతంలోనే కాలువ ప్రారంభంలోనే 3,850 సామర్థ్యంతోనే ఉదిన అందుకు తగ్గట్టుగానే పంపింగ్ ఏర్పాట్లు ఉన్నాయని అయితే 2,250 క్యూసెక్కులతో కాలువ తవ్వారన్నారు. ఇప్పుడు కాలువ వెడల్పుకు కొత్తగా భూసేరణ అవసంలేదన్నారు. గత 12 సంవత్స రాల క్రితం ఏ కాలువనైతే నిర్మించాలో ఆ కాలువను ఇప్పుడు నిర్మిస్తున్నా రన్నారు. రెండో దశ కింద ఉన్న కాలువను లైనింగ్ చేస్తున్నారని ఎన్నికల సమయంలో నారా చంద్రబాబునాయుడు 6,000 క్యూసెక్కుల నీటిని రోజుకు తెస్తామని ఆ రకంగా అనంతపురం జిల్లాకు 40 టీఎంసీల నీళ్లు తెస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు 3,850 క్యూసెక్కుల సామర్థ్యానికి కాలువ వెడల్పు చేయడంవల్ల అదనంగా నీరేమీ రాదని దానివల్ల పెద్దగా ప్రయోజనం చేకూరదన్నారు. ఒకసారి కాలువ వెడల్పు జరిగితే మరో 10 నుంచి 15 సంవత్సరాల వరకు కాలువ వెడల్పు జరుగదని అదనపు నీటిని ఎలా తెస్తారో తెలియడంలేదన్నారు. ఇప్పటికే తెలంగాణవారు కింద నీళ్లన్నీ తీసుకెళుతున్నారని శ్రీశైలం జలాశయంలో 851 అడుగులలోపే నీళ్లు తీసుకొంటుండటంతో డ్యాం ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వరదలు వచ్చినపుడన్నా నీటిని తెచ్చుకునేందుకు వీలుగా కాలువను వెడల్పు చేయకపోతే వందల కోట్లు ఖర్చుపెట్టి ఏం ప్రయోజనమని వి.రాంభూపాల్ ప్రశ్నించారు. అయితే ఈ మాత్రమైనా కాలువ వెడల్పునకు ముందుకొచ్చిన కూటమి ప్రభుత్వాన్ని సీపీఎం పార్టీగా అభినందిస్తున్నామని గత ప్రభుత్వం కాలువ గూర్చే పట్టించుకోలేదన్నారు. కాలువనే 3,850 క్యూసెక్కుల సామర్థ్యానికి కాకుండా 6,000 క్యూసెక్కుల సామర్థ్యానికి వెడల్పు చేసి డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువల నిర్మాణం పూర్తీ చేయాలని వాటి గూర్చి పట్టించుకోకుండా కేవలం ప్రధాన కాలువ వెడల్పు చేయడంవల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ఆయకట్టుకు నీరందాలంటే ప్రధాన కాలువను 6,000 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయడంతోపాటు పంట కాలువల నిర్మాణం పూర్తీ చేయాలని వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు.

హంద్రీనీవా ప్రధాన కాలువను పరిశీలిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ తదితరులు

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్

డంపింగ్ యార్డ్ ను తొలగించండి !

నగరంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి : సిపిఎం

అనంతపురం మార్చి 17 ప్రభాతవార్త డంపింగ్ యార్డ్ ను తొలగించి నగరంలోని ప్రధాన సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేసింది. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న సందర్భంగా ఆ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు ఈ స ందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ నగరానికి ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డ్ నుండి ప్రజలకు హానికరమైన పొగ, కలుషితమైన గాలి , దుర్వాసన వచ్చి ప్రజల యొక్క ఆరోగ్యాలను దెబ్బ తింటున్నాయని విమర్శించారు.ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు , మహిళలు అనారోగ్యాల పాలవుతున్నారని తెలిపారు. ఇందిరా